వెన్నెల...

పండు వెన్నెల...

పుచ్చ పువ్వులాంటి... స్వచ్ఛమైన ముత్యం లాంటి...

మంచులో తడిసిన మల్లె లాంటి... మధురమైన వెన్నెల...

మధురానగరిలో... యమునా తీరంలో విరగగాసిన వెన్నెల...

ఆ వెన్నెట్లో...

చల్లని వెన్నెట్లో...

గోపాలుని కౌగిట్లో...

వెచ్చని కౌగిట్లో...


ఒరిగిపోతూ... కరిగిపోతూ... కాలిపోతూ రాధ...

యుగ యుగాల విరహం వరదలా పొంగుతున్న యెదపై...

వయ్యెదలేని పయోధరాలపై యదుబాలుని మోవి...

శుక్లపక్షపు వెన్నెల కాంతిలో పూర్ణ కలశాల్లా మెరుస్తూన్న,

ఆమె నిండైన పాలిండ్ల బిగి మొనలను. మునివంటు బిగవట్టి...




విశాలంగా పరచుకున్న, ఆచ్ఛాదనలేని ఘన జఘనాల్ని,

కుడి ఎడమ హస్తాలతో తాడనం చేస్తూ...

అలా అలా అదుముకుంటూ... హత్తుకుంటూ...

ఆమెలోకి ఇమిడిపోతూ...

అలలా ఎగిసిపడుతూ... ఎల నాగులా బుసలు కొడుతూ...

ఇరువొడ్డుల్నీ ఒరుసుకుంటున్న వరద గోదారిలా...

అతడు చెలరేగిపోతూ... స్త్రీత్వపు లోతుల్లోకి చొచ్చుకుంటూ... సుఖాల నిధుల్ని కెలికి... వెలికి తీస్తూంటే...

అర్పణలోని అనుభూతి... ఆమె శ్వాస నుంచి నిట్టూర్పులుగా... అదిరే పెదవుల కూజితాలుగా వెలువడుతున్నాయి.

ఒదలంతా దంతక్షతాలతో... నక్షతాలతో... చిరుస్వేదంతో నిండిన ఆమె వచ్చటి దేహం... ఆ వెండి వెన్నెల్లో, బంగారానికి, కెంపులూ... ముత్యాలు పొదిగినట్టు మెరుస్తోంది.

ఆ రసాస్వాదనలో ఎంత సమయం గడిచిందో తెలీదు. అంతలో ఆ కొంటెవాడు చేసిన, దంతక్షతానికి చిరుకోపంతో, ముందుకు నెట్టి, మందలింపుగా అతడి మొహంలోకి చూసింది.

ఇంకా పసితనపు లేతదనం... తాజాదనం పోని, పాలబుగ్గలు... నిటారైన నాసిక... నూనూగు మీసాలు... చిన్నగా నొక్కు పడే చుబుకం... విశాల వృక్షం...

అరె! అతడు గోపాలుడు కాదు. మరి!? హేమంత్!

ఈ మధ్యనే తన ఆఫీసులో కొత్తగా చేరి, తమ ఎదురింట్లో ఒంటరిగా ఉంటున్న హేమంత్!

పాతికేళ్ళలోపు వయసువాడు.

మరి... రాధ? ఇంకెవరూ తనే!

ఇదేంటి... తనిలా... నిలువునా నగ్నంగా... చప్పున కళ్ళు తెరిచింది వసంత...

చీకటి...

అంతా చీకటి...

తన చుట్టూ చీకటి... తనలో చీకటి...

తారులాంటి కారు చీకటి... పాపం లాంటి పాడు చీకటి...

నిశ్శబ్దం...

భయంకరమైన నిశ్శబ్దం... భరింపరాని నిశ్శబ్దం...

పరిసరాలకు అనుగుణంగా గాఢ మానసిక స్తబ్ధత...

ఆ స్తబ్ధతలో ఏదో కలకలం... కోలాహలం... కోరికల దండయాత్ర... గాఢంగా నిట్టూర్చింది వసంత.

"వసంతా..."

"ఏయ్ వసంతా..."

'మిస్ వసంతా..."

"కుమారి వసంతా..."

ఆహ్హా... హ్హా... హ్హా.. హ్హా...

ఎవరో పిలుస్తున్నారు...

అవును! తననే పిలుస్తున్నారు...

తన పేరు పెట్టి పిలుస్తున్నారు...

తనను వేలు పెట్టి చూపుతున్నారు...

తనను గేలి చేసి నవ్వుతున్నారు...

పకా పకా నవ్వుతున్నారు...

ఎవరూ... ఎక్కడా... ఎందుకూ?

ఎవరూ పలకరేం?

ఎదీ ఎవరూ లేందే?

అవును... ఎవరూ లేరు... అంతా తన భ్రమ!

మరి, తనెందుకిలా, తన నీడను చూసి, తనే భయపడుతోంది! ఎందుకేంటి? పిచ్చి ప్రశ్న!

జీవితకాలంలో ముప్పై ఎనిమిదేళ్ళు గడిచిపోయినా, తనింకా 'కుమారి' గానే ఉన్నందుకు.

తన పేరు వసంత!

కాని, తనలో ఎన్ని శిశిరాలు... ఎన్ని వేసవి గాడ్పులు...

జీవితంలో అప్పుడే ముప్పై ఎనిమిది వసంతాలు వాడిపోయాయి.

అంటే... తనలో యవ్వనం చచ్చిపోతోందన్న మాట!

కానీ, ఆ కోరికలు చావడం లేదే! ఇంకా ఇంకా ఊపిరి పోసుకుని, యవ్వనాన్ని పుంజుకుంటున్నాయే!

'కుమారి' గా ఉండగలవేమోగానీ... 'కన్య' గా మాత్రం ఉండనివ్వమంటున్నాయ్!

అవును మరి... తనూ మనిషే!

తనదీ రక్తమాంసాలతో కూడిన మానవ శరీరమే!

ఆ శరీరానికీ, మానవ సహజమైన వాంఛలుంటాయి.

మరి, వాటిని తను సంపూర్ణంగా, శాశ్వతంగా త్యజించగలదా?

తప్పదు! తన వారికోసం... తన వాంఛలు చంపుకోవాలి.... త్యాగం చెయ్యాలి... ఏంటీ... ఇది త్యాగమా... ఆత్మవంచన కాదూ.

అమ్మానాన్నా చెల్లెళ్లూ... తన రక్తమాంసాలు పీక్కుతింటున్న రాక్షసులూ... పిశాచాలూ కాదూ వీళ్లంతా?

ఊహు... కాదు... ఎన్నటికీ కాదు...

తన రక్తమాంసాలు పంచి, నవమసాలూ మోసి, కనిపెంచిన తల్లి, రాక్షసా? కాదు... దేవత!

తన రక్తాన్ని ధారపోసి, విద్యాబుద్ధులు చెప్పించి, విధి శాపానికి గురై, పక్షవాతాన పడ్డ తండ్రి.. పిశాచా? కాదు... దేవుడు!

తనకోసం, ఎన్ని కష్టాలు పడ్డాడూ... ఎన్ని సంబంధాలు చూసాడూ? మరి... తనకా సంబంధాలు నచ్చలేదా?

ఎందుకు నచ్చలేదూ? నచ్చాయి.

పోని, తను వాళ్లకి నచ్చలేదా?

అదేం మాట! తనని 'బంగారు బొమ్మ' 'మెరుపుతీగ' అనలేదూ ఆ మగజీవాలూ?

మరి?!

వెరీ సింపుల్... చాలా తేలికైన సమాధానం...

తమ పరిస్థితి నచ్చలేదు... తమిచ్చే కట్నకానుకలు నచ్చలేదు. ఇవి చాలవూ... ఈ దేశంలో ఒక ఆడపిల్ల, పెళ్ళి ఆగిపోడానికీ... కాకపోడానికీ....

పోనీ తనిపుడు ఉద్యోగం చేస్తోందిగా, తనకందుబాటులో ఉన్న ఎవరో ఒకర్ని పెళ్ళి చేసుకోవచ్చుగా?

ఇప్పుడా? తనకు పెళ్ళా?!

ఈ ముప్ఫై ఎనిమిదేళ్ల మునలి కన్యకు... మురిగిపోయిన యవ్వనానికి ఎవడు కడతాడు తాళి?



ఎదురుగా
తన గదిలో కిటికీ
వెనుకగా
రాగ తపస్సులో
మునిగిపోయిన
కుర్రాడు

మధు చక్రవర్తి

# ఎదురింటి కుర్రాడు

తను కట్టించుకున్నా... తన తల్లేంకావాలి? తండ్రే కావాలి? పెళ్లిళ్లు కావలసిన చెల్లెళ్లేం కావాలి?

తన పెళ్లిని మించి ఎదిగిన సమస్యలివి.

ఇక తన జీవితం ఇలా నిట్టూర్పులతో... నిరాశనిస్పృహలతో నిండిపోవలసిందేనా?

"హే భగవాన్! ఈ అంధకార కూపం నుండి, నన్ను వెలుగుబాటకు నడిపించు తండ్రీ! భరించరాని, ఈ మానసిక క్షోభను తట్టుకునే నిగ్రహాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఈ దీనురాలికి ప్రసాదించు తండ్రీ... ప్రసాదించు.."

అప్పుడు వినిపించింది... గాలి అలల్లో తేలి వచ్చిన మోహన మురళీనాదం. ఆమె ఆలోచనా ప్రవాహానికి ఆనకట్ట పడింది.

రోజూ... ప్రతిరోజూ... ఇదే సమయానికి.. కొద్ది క్షణాల పాటైనా... తన బీడు బ్రతుకులో తొలకరి జల్లులా...

వడలి వాడిన పూదోటలో తుమ్మెద రొదలా...

ఆకురాలు కాలంలో ఆమని గీతంలా...

యుగయుగాల ప్రేమ ప్రవాహంలా...

ప్రకృతి పురుషుని వలపులా... విరహంలా... వరదలా... పొంగి పొంగి.. పొరలి పొరలి...

ఈ భౌతిక బంధాలకూ, బాధ్యతలకూ అందనంత దూరంగా, అలా అలా ఏ సుదూర తీరాలకో తీసుకుపోయే, ఆ రాగధార...

నాగస్వరానికి వశమై... పరవశమైన నాగినిలా, పారవశ్యంతో ఆమె కనులు మూతపడినై.

గుండెల్లో, పేరుకున్న అనుభూతి, మూసిన రెప్పల మాటుగా, వెచ్చగా, బొట్టు బొట్టుగా బుగ్గలపైకి పారింది.

అతడు 'హేమంత్!...' కొత్తగా ఉద్యోగంలో చేరిన, ఎదురింటి కుర్రాడు. అందగాడు... మంచి గాయకుడు... అంతకు మించి భావుకుడు.

"చూడండి వసంతగారూ... ఈ బ్లడీ ట్రెడిషన్సూ.. ఓల్డు కస్టమ్సూ... పూర్తిగా మారాలి. మారాలని అనుకున్నంత మాత్రాన, ఏదో 'మేజిక్కు' 'మిరకిల్' జరిగి వాటంతట అవే మారిపోవు. మన యువతే ముందడుగు వేసి, వాటిని సమూలంగా మార్చాలి. యస్! ఈ వరకట్నం... కులం... మతం... ఈ పదాలనన్నిటినీ సామూహికంగా ఉరి తీయాలి! శాశ్వతంగా సమాధి చెయ్యాలి! ఈ రోగిష్టి సమాజానికి, శస్త్ర చికిత్స చేసే సత్తా, ఈనాటి యువతకే ఉంది... అది జరిగిన నాడే, ఈ సమాజానికి, నవయవ్వనం.. నవతేజం..."

"ఇంకో విషయం... పెళ్లికూతురుకన్నా, పెళ్లికొడుకే ఎందుకు పెద్దవాడై ఉండాలి? ఉండాల్సిన అవసరం లేదే! అసలు సెక్స్ పరంగా, సైంటిఫిక్‌గా ముప్పైయేళ్ల ఆడదానికి, ఇరవైయేళ్ల మగాడే సరైన జోడీ అట! మీకు తెల్సా?"

"సంసారంలో, భార్యా భర్తలిద్దరిదీ సమాన పాత్రలైనప్పుడు, సమాన బాధ్యతలైనప్పుడు ఎవరు పెద్దయితేనేం... ఎవరు చిన్నైతేనేం? కావలసింది... అండర్‌స్టాండింగ్... ఒకరొకరు అర్థం చేసుకోగలగడం.. అంతే! ఏమంటారు?"

"అన్నట్టు మరో ఇంపార్టెంట్ పాయింట్... పెళ్ళయ్యాక భర్త తన, తల్లిదండ్రుల, బరువు బాధ్యతలు స్వీకరించినట్టు, భార్య ఎందుకు చెయ్యకూడదూ! చెయ్యాలి! లేకపోతే కొడుకులు లేని కుటుంబాలేం కావాలి?"

వెరి పెక్యూలియర్ బోయ్! తనకంటూ ప్రత్యేకమైన అభిప్రాయాలున్నవాడు.

భారంగా కనులు తెరిచింది వసంత.

ఎదురుగా తన గదిలో, కిటికీ వెనుకగా... తనదైన లోకంలో... ఆ రాగతపస్సులో మునిగిపోయిన హేమంత్.. ఋషిలా... ప్రకృతిని పరవశింపచేస్తున్న పురుషునిలా.. కన్నెటిపార మధ్య గంధర్వునిలా కనిపించాడు.

నిత్యం తన నిగ్రహానికి పరీక్ష పెడుతూ..

కోర్కెలకూ పదును పెడుతూ

తన గుండెల్ని సున్నితంగా కోస్తున్న అందమైన దొంగ... అందని దొంగ...

దొంగ... దొంగ... వెన్నదొంగ... వెన్నెల దొంగ...

వసంతకనులు మళ్ళీ మూతపడినై.

"అక్కా"

పిలుపుతో పాటు, ఆ గదంతా ఒక్కసారిగా, వెలుగుతో నిండిపోయింది.

ఉలికిపడి కనులు తెరిచింది వసంత.

ఎదురుగా చెల్లెలు సరోజ...

"చీకట్లో ఏం చేస్తున్నావక్కా"

వసంత మాట్లాడలేదు.

కొద్దిపాటి మౌనం తరువాత...

"అక్కా" అంటూ దగ్గరగా వచ్చి కనులు దించుకుని నిలుచుంది సరోజ.

వసంత చెల్లెలికేసి వింతగా చూస్తూ...

"ఏంటి సరూ... ఏమైందమ్మా..." అడిగింది అనునయంగా.

"ఏం లేదక్కా... ఎప్పట్నించో నిన్నొకటి అడగాలనుకుంటున్నాను" ఎన్నిసార్లో అడగాలనుకుని, అడగలేకపోయినంత యిదిగా అడిగింది సరోజ.

వసంత ఉలికిపడింది.

ఓసారి చెల్లెలు వేపు చూసి, అంతలోనే తేరుకుని, చిన్నగా నవ్వి అంది, "నాకు తెలుసమ్మా... నువ్వు అడగబోయేదేంటో... వచ్చే నెల్లో, ఎలాగూ పండగ అడ్వాన్స్' వస్తుందిగా. అప్పుడు తప్పకుండా నీ కోరిక తీరుస్తాన్లే..."

"ఏంటది?" ఆశ్చర్యపోతూ అడిగింది సరోజ.

"ఏవిటా... చాలాకాలంగా నువ్వు మోజుపడే, కాశ్మీరీ షల్వార్ కమీజ్"

"అది కాదక్కా" అంటూ ఆగిపోయింది సరోజ.

చెల్లెల్ని వారిస్తూ అంది వసంత "చెప్పకు... అర్థమయింది... 'ముక్కుపుడకేగా' సారీ సరూ... నువు మరో మూడు నెలలు ఆగాలి' యల్.ఐ.సి. ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్ రాగానే కొని పెడతాను. సరేనా?"

"అబ్బా.. అది కాదక్కా..." అంటూ మళ్ళీ ఆగిపోయింది సరోజ.


"మరి?!" ఈసారి ఆశ్చర్యపోవడం వసంత వంతయింది.

"మరీ... మరేం.. నువు కోప్పడవుగా... అదే... అదీ... మన ఎదురింటి అబ్బాయి నీకు తెలుసుగా..."

వసంత భృకుటి ముడిపడింది.

సరోజ తలొంచుకుని చెప్తూనే వుంది.

[redacted]





## కృష్ణ, సుమన్ రామ్‌లఖన్

జాకీష్రాఫ్, అనీల్‌కపూర్‌లు హీరోలుగా హిందీలో విజయవంతమైన 'రామ్‌లఖన్' చిత్రం ఇపుడు తెలుగులో కృష్ణ, సుమన్‌లు హీరోలుగా రూపొందబోతుంది. రచన పరుచూరి సోదరులు, దర్శకత్వం టి. ప్రభాకర్, మయూరికే ప్రత్యేకం అయిన ఈ వార్తకు మరిన్ని వివరాలు త్వరలో.

[redacted]

"పేరు హేమంతట! బావుంటాడు కదూ! ఫ్లూట్ ఎంచక్కా వాయిస్తాడనుకున్నావ్? పాటలు కూడా చక్కగా పాడతాట్ట! మనవాళ్లేనట! ఇంకా పెళ్లి కాలేదట! మా ఆఫీసుల్లోనే పనట కదూ! నాకోసారి పరిచయం చెయ్యావూ?"

వసంత మళ్లీ ఉలికిపడింది.

ఎదురింటి కుర్రాడి గురించి అన్ని 'ట'లు తెలిసిన చెల్లెల్ని 'ఎందుకంటూ' అని అడగలేదు.

ఎందుకో అర్థమయింది వసంతకు.

అందుకు కోపం రాలేదు.

రెప్ప వేయకుండా, తీక్షణంగా చెల్లెలి వైపు చూసింది వసంత.

తొలి యవ్వనంలోకి అడుగు పెట్టిన సరోజ, తొలిరేకులు విప్పిన తాజా రోజాలా కనిపించింది.

అవును తను వాడిపోతున్న వసంతం.

తన చెల్లెలు విచ్చుకుంటున్న సరోజం.

తనవి సాధ్యంకాని అభూత కల్పనలు...

తన చెల్లెలివి సాధ్యమయ్యే సహజ సిద్ధ కోరికలు...

మెరిసే ఆ కళ్లల్లో ఎన్ని బంగారు కలలో...

ఎగిసే ఆ గుండెల్లో ఎన్నెన్ని మధురోహాలో...

... పిచ్చిపిల్ల.. భవిష్యత్తును ఎంత మధురంగా... మనోహరంగా ఊహించుకుంటూందో... అవును... తను మాత్రం ఆ వయసులో ఎన్నెన్ని తీయని కలలు కనలేదూ? ఆ వయసులోనే ఏమిటి? అయిదు క్షణాల క్రితం వరకూ తను అలాంటి కలల్లోనే తేలిపోయింది. తనో శాపగ్రస్త! ఆశించిన వేటినీ పొందలేకపోయింది. అన్నీ తనకు అందని గగన కుసుమాలే అయినాయి. తన చెల్లెలి జీవితం తనలా

రసవిహీనం కాకూడదు. అందుకోసం, తన జీవితాన్ని, సుఖాల్ని ఫణంగా పెట్టయినా సరే చెల్లెలి జీవితాన్ని చక్కదిద్దాలి. అవును... హేమంత్‌ను ఎలా అయినా ఒప్పించాలి. గుడ్ బోయ్! తప్పకుండా ఒప్పుకుంటాడు. పసుపు కుంకాలతో.. సౌభాగ్యంతో తన చెల్లెలి జీవితం పచ్చగా కళకళలాడుతూ ఉంటే... అది చూసి తను మురిసిపోవాలి.. మైమరచి పోవాలి. ఆ ఆనందంలోనే తను అంతమైపోవాలి. అది చాలు ఈ జన్మకి...

ఇదీ ఆ క్షణం వసంత మదిలో మెదిలిన ఆలోచన!

అంధకార బంధురమైన, ఆమె మానసాకాశంలో 'తటుక్'న మెరిసిన ఆదర్శ నక్షత్రం!

ఆ ఇద్దరూ... అలా చాలాసేపు, ఆ ఎదురింటి కిటికీ వేపే చూస్తూ ఉండిపోయారు.

గాలిపొరలు అరల్లో వేణుగాన పరిమళం ఇంకా గుబాళిస్తూనే వుంది.

# రచయిత(త్రు)లకు గమనిక

నెలనెలకో నవరసాల నవలా విపంచిక 'మయూరి' మాసపత్రిక మీకు నవల రాయాలనే ఉత్సాహం వుంది. ప్రోత్సాహమే లేదు. అవునా. అందుకే కొత్తగా కలంపట్టిన సరికొత్త రచయిత(త్రు)లను ప్రోత్సహించాలని 'మయూరి' సంకల్పించింది.

మీరు చేయాల్సింది. మీరు నవలగా రాయాలనుకున్న సబ్జెక్టుకు సంబంధించి, మూడు అరఠావులకు మించకుండా సినాప్సిస్ రాసి మాకు పంపండి. మీ చిరునామాతో తగిన స్టాంప్స్ అతికించి విడిగా ఒక కవరును జత చేయండి.

మీ సినాప్సిస్ (కథాసంగ్రహం) మాకు నచ్చితే, మీకు నవల రాసే అవకాశం కల్పిస్తాం.

మా చిరునామా:

ఎడిటర్ (మయూరి మాసపత్రిక)

5-8-55/ఏ, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైద్రాబాద్-1

## మయూరి ప్రచురణార్థం - హామీపత్రం

రచనపేరు: చిన్న నవల / కథ / శృంగారకథ / జోక్స్ / కార్టూన్స్ / కవితలు స్పెషల్ ఆర్టికల్ (మీరు పంపే ఆర్టికల్ మీద టిక్ చేసి మిగతావి కొట్టి వేయండి)

వ్యాసం అయితే ఒరిజినల్ వ్యాసం పేరు, ఆ వ్యాసం ప్రచురింపబడిన ఇంగ్లీషు పత్రిక తేదీ వివరాలు పేర్కొండి.

హామీ: ఈ ........................................................................ ఇంతవరకూ, ఏ ఇతర పత్రికకు పంపలేదని, ప్రచురితం కాలేదని, ఏ రచనకూ కాపీ కాదని హామీ ఇస్తున్నాను.


........................................................................

చిరునామా: ........................................................................

........................................................................

సంతకం

కళ్యాణ్, కృష్ణవంశీల చిత్రం



తన తొలి చిత్రంతోనే ప్రేక్షకుల అభిమానాన్ని సొంతం చేసుకున్న చిరంజీవి సోదరుడు కళ్యాణ్ త్వరలో తన ద్వితీయ చిత్రాన్ని చేయబోతున్నాడు. తన రెండవ చిత్రంతోనే పరిశ్రమలో తలపండిన వృద్ధులు స్థాపించిన రికార్డులు బీట్ చేయడానికి దూసుకుపోతున్న డైనమిక్ డైరెక్టర్ కృష్ణవంశీ కళ్యాణ్ తదుపరి చిత్రానికి దర్శకత్వం వహించనున్నాడు. ఈ యంగ్ డైనమెట్స్ ఇద్దరూ కలిసి పరిశ్రమలో ఒక నూతన అధ్యాయానికి నాంది కాగలరని ఆశిద్దాం!

- ఆర్. డి. యస్. ప్రకాష్.